

చిందర వందరగా ఉన్న బట్టలన్నీ మడతలు పెట్టుకుని సూట్‌కేస్‌లో కుక్కుతుంటే రవీంద్ర హడావుడిగా వచ్చాడు.

'తిరిగి నాలుగు రోజుల్లో వచ్చేదానికివన్నీ సర్దుతావెందుకోయ్ !' అంటూ పెట్టినవన్నీ జబర్దస్తీగా లాగిపడేస్తుంటే — మిత్రుడు వేపు గుర్రుగా చూసి, అతడు పెట్టిన పోజుకి ఫక్కున నవ్వేస్తూ, 'నాకు టైమవుతుందిక !' అంటూ మిగిలిన రెండు జతల్నే వదిలంగా సర్ది పైకి లేచాడు ప్రసాద్.

ఇంతలోకి భానుమూర్తి, కవి కూడా లోనికొచ్చారు. వస్తూనే "ఊటీ ప్రయాణానికి డేట్ ఫిక్స్ చేసామనే విషయం మర్చిపోకురోయ్ ! నువు రాకపోతే మొత్తం అభాసవుతుంది. ప్రయాణంలో థ్రిల్ ఉండదు ! ఏం ?' అంటూ కంగారుగా చెప్పారు.

"అదేమిట్రా, ఎలా మర్చిపోతాను — ఇంటికి వెళ్ళి తొమ్మిది నెలలు కావస్తోంది. ఈసారైనా వెళ్ళకపోతే మా బామ్మకు కోపం వస్తుంది — నాకూ అందర్నీ చూసి రావాలనీ ఉంది. అదీగాక నాన్నగారు కూడా రాశారు కదా ! సెలవులకి రావడం ఎగ్గొట్టి ఎటూ పోవద్దని ! అందుగురించయినా ఓసారి వెళ్ళి చూసొస్తే పెద్దవాళ్ళ గొడవుండదు !" అంటూ సూట్‌కేస్ చేతబుచ్చుకున్నాడు.

ఖాళీగా వెళ్తున్న ఆటోని ఆపాడు రవీంద్ర. మిత్రులందరికీ చెప్పి ఆటోలో కూలబడ్డాడు ప్రసాద్. బస్టాండ్ చేరేసరికి మచిలీపట్నం వెళ్ళే బస్ బయల్దేరడానికి సిద్ధంగా ఉండడంతో టికెట్ తీసుకుని ఎక్కేసాడు.

సాయంత్రం నాలుగయేటప్పటికి బందరులో దిగాడు. రిక్షా ఎక్కుతుంటే నానిగాడికేం తీసుకోలేదన్న సంగతి గుర్తొచ్చి వెనుదిరిగాడు. వాడు ఒట్టి చేతుల్తో వెళ్తే ఊరుకోడు. ఓ చాక్లెట్ల ప్యాకెట్టు, బామ్మకి ద్రాక్షపళ్ళూ తీసుకుని రిక్షా ఎక్కాడు.

పావుగంటలో ఇంటిముందు దిగి — రిక్షా అబ్బికి బాడుగ చెల్లించి, లోనికి నడుస్తుంటే — నానిగాడు ఎగురుకుంటూ ఎదురు వచ్చాడు.

తనని చూడడంతోనే ఇంత మొహమైంది వాడికి. అమాంతం కాళ్ళకు చుట్టేసాడు.

"ముందు బాబాయిని లోనికి రానియ్యరా!" అంటూ అమ్మా, ఒదిన బైటకొచ్చారు. సూట్‌కేస్ అమ్మకందించి, వాడ్ని భుజాన వేసుకుని లోనికి నడిచాడు.

ఒదిన స్ట్రాంగ్‌గా టీ చేసివ్వడంతో కాస్త దిమ్ము వదిలింది. టవల్ తీసుకుని పైప్ దగ్గరకెళ్తుంటే "ఆగరా పసాదూ— వేడినీళ్ళున్నాయి! తోడుకొస్తున్నా" అంటూ అమ్మ బకెట్ నిండా గోరువెచ్చని నీళ్ల తెచ్చి బాత్‌రూమ్‌లో పెట్టింది.

తనని చూసిన ఆనందం అమ్మ కళ్ల నిండా కనబడుతోంది. ఆ సంతోషంతో కాలు ఒక్కచోటా నిలబడటంలేదు. "ఈ సెలవులకైనా వస్తావో రావోనని ఊరికే ఇదవుతున్నారా ప్రసాదూ! ఊటీ వెళదామనుకుంటున్నాము, ఈసారి కాస్త అదనంగా డబ్బు కావాలంటూ ఉత్తరం వేసావు కదా! అప్పట్నించీ నా దిగులింకా ఎక్కువైంది. మీ నాన్నగార్ని ఊదరగొట్టి గట్టిగా ఉత్తరం రాయించాను. మరోసారి వెళ్లొచ్చు లే— ఈసారి కొచ్చేయ్యమని!"

అమ్మ ఇంకా ఏదేదో చెప్తుంటే ఊకొడుతూనే ప్రక్కనున్న ఈజీ చైర్‌లో కూర్చున్నాను.

"మీ బామ్మతో ఒక యాతన అయిపోయింది, కాల్చుకు తినేస్తోంది..."

ఆ మాటతో హఠాత్తుగా బామ్మ జ్ఞప్తికి వచ్చి, చైర్‌లో వాలినవాడు నిటారుగా అయాడు.

"ఔనూ, ఇంతకూ బామ్మ కనపడదేం!" చుట్టూ చూస్తూ అడిగాడు.

"ఏమి బామ్మోనేలరా! అటు చావకుండానూ, ఇటు తిన్నగా బ్రతకుండానూ మమ్మల్ని చంపుతోంది" అమ్మ అలా అంటుంటే నా మనసు చివుక్కుమంది.

"అలా అంటావేమిటమ్మా, అసలావిడకేమైందిట ..."

నానిగాడు ఏడుస్తూ రావడంతో వారి సంభాషణ కంతరాయం కలిగింది "ఎందుకురా నానీ ఏడుస్తావ్!" దగ్గరికి తీసుకుని బుజ్జగింపుగా అడిగాడు.

"బాబాయ్ మరేం, నా గోళీలన్నీ తాతమ్మ తీసేసుకుంది! ఇవ్వమని అడుగుతుంటే—నేను గెల్చాను, ఇంకి ఇవ్వనంటుంది" అంటూ తిరిగి రాగం అందుకున్నాడు.

"ఛట్. ఏమిట్రా నీ గోల! గోళీలేమిటి —తాతమ్మ తీసుకోవడమేమిటి! అసలింతకూ తాతమ్మేదీ? నేను చెప్పేది సరిగా విన్పించుకోవుగదరా — ఈవిడ మునుపటి బామ్మ కాదురా బాబూ! ఎంతో తెలివిగా మాట్లాడుతున్నట్లే ఉంటుందా, ఆ వెంటనే చిన్నపిల్ల మాదిరిగా అయిపోయి చంటిపిల్లల్లే మాట్లాడుతుంది. మాకీ ఇంట్లో ఆవిడో చంటిపిల్లయిపోయింది."

లలితమ్మగారు చెప్పేది పూర్తవకుండానే లేచి— నానిగాడితో కలిసి బామ్మ పడుకునే గదిలోకెళ్ళాడు.

ప్రసాద్‌ని చూడడంతోనే చింకి చాటంత ముఖమయింది. "ఇన్నాళ్ళూ ఎక్కడికెళ్ళావురా ప్రసాదూ!" ఆవిడ ఆదుర్దాతో అడుగుతుంటే తెల్లబోవటం తనవంతయింది.

"అదేమిటి బామ్మా! అలా అడుగుతావ్, చదువుకోడానికి వెళ్ళాను కదా! పోయిన సెలవులకి వీలవలేదు, ఇపుడు మిమ్మల్నందర్నీ చూసెడదామని వచ్చాను."

"ఔను గదూ, మర్చిపోయానురా బాబూ ఏం చదువుతున్నావూ—" ఆ మాటతో దిమ్మెరపోయాడు. నానిగాడు ఆవిడకు దగ్గరగావచ్చి "తాతమ్మా! ఇంకొక్క సంవత్సరం చదివితే బాబాయ్ ఇంజనీరవుతాడట నీకు తెలీదూ! నాకు అమ్మ చెప్పింది—కదు బాబాయ్!

"ఇంజనీర్ కాదురా బడుదాయ్, కాబోయే డాక్టర్ని! ఇంజనీర్ చదివేది మీ మామయ్య"

"డాక్టర్ డాక్టర్ మాబాబు యాక్టర్" అంటూ ఆవిడ చంటి పిల్లల్లే చప్పట్లు కొడుతుంటే అయోమయంగా ఆవిడ పక్కనే చతికిలబడ్డాడు ప్రసాద్.

"బామ్మకేమైంది! మతిగాని చలించలేదుగదా?" ఆదుర్దాగా తనలో తనే మదనపడ్డాడు. తను క్రిందటి సారొచ్చినపుడు కూడా వైద్య విషయాలు ఎంత బాగా అడిగి తెలుసుకుందని? అంతలోనే ఇంత మార్పా! తను తెచ్చిన ద్రాక్ష పళ్ళు తింటూ తనకేసి చూడకుండా— తన సంగతులైనా అడగక పోయేటప్పటికి దిగులుగా లేచి బయటకొచ్చేశాడు.

"క్రిందఉక్కగావుంది డాబాపైకి వెళదాం రా బాబాయ్!" అని నానిగాడు చెయ్యి పట్టి లాగుతున్నా వినక సరాసరి వంటగదిలో ఉన్న తల్లి దగ్గరకెళ్ళాడు.

ఆవిడ కొడుకుకోసం ప్రత్యేకంగా ఏవో పిండివంటలు చేయటంలో నిమగ్నమై పోయింది.

"అమ్మా బామ్మ ఏమిటిలా మారిపోయింది? ఏమైందసలు!" ఆత్రతగా అడిగాడు.

"పెద్ద వయసుకదూ! ఇక అంతే! ఆవిడ జీవితం చివరి ఘట్టంలో ఉంది— ఎన్నాళ్ళంటే అన్నాళ్ళు ఇక అలా గడిచి పోవల్సిందే!" తాపీగా వచ్చింది ఆవిడనుండి సమాధానం.

"అదేమిటమ్మా అలా అంటావ్! పిడిరాయిలాఉండే బామ్మ బక్కాలతయారయింది. నేనంటే ఎంత అపేక్షని! సెలవులయి వెళ్ళిపోయే రోజు ఎంత బాధపడిపోయేదో మీ కందరికీ తెలీదూ! ఆ అపేక్షంతా ఏమైందసలు? సరిగా మాట్లాడనైనా మాట్లాడదు" ఆవిడ మీదనున్న అభిమానంతో అశాంతి నిండిన స్వరంతో ఆవేదనగా అన్నాడు.

లలితమ్మగారేదో చెప్పబోయే లోపల ప్రసాద్ తండ్రి రామనాథంగారూ, అన్న రాఘవ లోనికొచ్చారు. వస్తూనే కుశలప్రశ్నలు మొదలెట్టారు. అన్య మనస్కంగానే వారికి సమాధానాలిచ్చాడు.

'అత్తగారు తనతో మునుపట్లా ఉండటం లేదని వాడు చాలా దిగులు పడుతున్నాడండీ!' అంటూ భర్తతో అంది లలితమ్మ.

'ఓ అదా!' అన్నట్లుగా కొడుకు వేపు చూసి జాలిగా నిట్టూర్చాడు. 'మనిషికి నాలుగు దశలుంటాయని తెలిసుని వాడవు కాదుగదా! బామ్మకూడా ఇపుడు ఆఖరి దశ కోరల్లో ఘోరంగాఇరుక్కుంది. "వార్ధక్యం" అది అందరికీ వస్తుంది గాని— ఈవిడకది దారుణంగా పరిణమించింది. ఎంత హుందాగా బతికేదనీ! ఇపుడిక చిన్న పిల్లల చేష్టలతో తెలిసీ తెలియని పనులతోనూ ఆవిడ జీవితం అలా ముగిసి పోవలిసిందే!" ఆవేదనగా అన్నారాయన.

తమ్ముడి ముఖం చిన్నబోవడం చూసి నవ్వుకున్నాడు రాఘవ- 'పాపం వాడికి బామ్మ అంటే చాలా ఇష్టం! అందుకే ఆవిడ్నలా చూసి తట్టుకోలేకపోతున్నాడు'' అనుకున్నాడు.

భోజనాల దగ్గర తండ్రి, అన్నగారూ ఏవేవో మాట్లాడుతున్నా ధ్యాసంతా బామ్మ పైనే పడిపోయింది. అమ్మ కొసరి కొసరి వడ్డిస్తున్నా ఏదో వెలితిగానే ఉంది. "తనకి ఊహ తెలిసి నప్పట్నుంచీ కూడా తన అవస

రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన లందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.

సినీతారలు

మీకు నచ్చే నలుగురి తారల సెక్సీ ఫొటోసెట్ 10 రూ.

మీరు మెచ్చే ఒక నటి.నటుడి ఫొటో సెట్ 5 రూ.

నటీనటుల అడ్రసులుగలడైరీ 2రూ.

కావలసినవారు M.O.చేయండి.

వై.కె.మూర్తి.

దాసరివారివీధి విజయవాడ 2.

మూలశంకకు

త్వరగా

నమ్మకమైన

హెడెన్‌సా

విరేచనముతో

చికిత్సను పొందండి

-శస్త్రచికిత్స

అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగాదురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స. ఎంతమాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి ఔతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసుచేస్తున్నారు! హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తాయి విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్ముందు శస్త్రచికిత్స అవసరముండదు!

7396 TG

వృద్ధాప్యంలో ఓ బామ్మ

రాలన్నీ బామ్మే గమనిస్తుండేది. తనకి తాతయ్య పేరే పెట్టినందుకు ఆవిడకంత అభిమానం అని ఇంట్లో అందరూ అనుకునేవారు. ఏదేమైనా బామ్మ అంటే చాలా ఇష్టం. ఇంట్లో అందరి మీద అజమాయిషీ చేస్తూ, అందరి అవసరాలూ కనిపెడుతూ తిరిగే బామ్మ ఈ రోజు తన స్థితి తెలుసుకునే పరిస్థితిలో లేదంటే నమ్మశక్యం కావటంలేదు. వృద్ధాప్యం! ఇది అందరికీ వచ్చేదే గాని ఇంత చెడ్డగానా! ప్చ్! అసలు బామ్మ కోసమేగదా తనొచ్చాడు. అబ్బ! బామ్మ మునుపట్లా తన మీద వాత్సల్యం చూపక పోవడం ఎంత బాధకలిగిస్తోంది. ఇంక ఒక్క క్షణం కూడా ఉండకూడదు. ఎదురుగా ఉండి బామ్మనలా చూడలేడు రేపే ప్రయాణమవాలి.'' అశాంతిగా నిద్రకుపక్రమించాడు.

ఉదయం ఏడు గంటలు కొట్టిన తరువాత మెలకువ వచ్చింది. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ మరో ప్రక్కకి తిరిగపోయి ప్రయాణం సంగతి జ్ఞాపకం వచ్చి దిగ్గనలేచాడు.

స్నానసంధ్యలన్నీ పూర్తిచేసి వచ్చేటప్పటికె బామ్మ గదిలో నానిగాడేదో గలాటా చేస్తున్నట్లు వినరావడంతో అటు వెళ్ళాడు.

వెళ్ళినవాడు వెంటనే ముక్కు మూసుకుంటూ బైట కొచ్చేశాడు.

''అమ్మా! బామ్మని లెట్రిన్‌కి పంపించకూడదూ!'' గట్టిగా అరుస్తూ వంటింట్లో కెళ్ళాడు.

''ఏమిట్రా, పాడుచేసిందా! నేను 'మడి'లో ఉన్నాను — రత్తిని రానీ, శుభ్రం చేస్తుంది. అయినా ఆవిడకో టైమంటూ ఏడ్చిందేవిటి — లెట్రిన్‌కి పంపించడానికి! పంపుదామనుకున్నా నా మాటసలు వినదు. కాసేపు నువ్వేటైనా వెళ్ళిరా — రత్తి వచ్చిం తర్వాత క్లీన్ చేయిస్తా!'' లలితమ్మగారు కొడుక్కి చెప్పేసి, మరల తన పనిలో నిమగ్నమైపోయింది.

బాధగా తల పట్టుకున్నాడు ప్రసాద్ — బామ్మకి నిజంగానే ఏం తెలీటంలేదన్నమాట! ఏదో పుస్తకంలో ఒక పద్యం చదివాడు. దాని సారాంశ మేమిటంటే — ''పసి వయసులో మనల్ని పెద్దలు పెంచుతారు — మనల్నెన్ని విధాలుగా వాళ్ళు పోషణ చేస్తారో అన్నివిధాలా వార్ని వృద్ధాప్యంలో మనం ఆదుకోవాలి'' అని.

''ఆః ఏంచేయాలి? పెద్దవారయ్యాక కడుపునిండా భోజన ఫలహారాదులు, కట్టుకోవడానికి బట్ట ఇవ్వడమే గదా, ఆ మాత్రం ఎవరు చేయరు!'' అని తేలిగ్గా నవ్వేశాడపుడు.

''భగవంతుడా! అంత వయసు వచ్చే వరకు నన్ను బ్రతికించకు! బ్రతికించినా ఈ స్థితి మాత్రం రానీయకు!'' దేవుడికి అడ్వాన్స్ నమస్కార మొకటి పడేస్తూ — దిక్కుతోచక, కూరల తరుగుతున్న ఒదినగారి దగ్గరికి హడావుడిగా వెళ్ళాడు.

''ఒదినా, బామ్మగది శుభ్రం చేయాలి — ఒక్కసారి రండి!'' బ్రతిమాలుతున్న ధోరణిలో అడుగుతుంటే అర్థంగాక ఆమె మొదట తెల్లబోయింది.

ఆవిడకు వైనం తెలిసాక ఛీత్కారం చేస్తూ ''ఇంకానయం, అదా మీరు నాకు చెప్పేది?'' అంటూ నిర్లక్ష్యంగా తన పనిలో లీనమైపోయింది.

విడ్డూరంగా ఆమెనే చూస్తూ ''ఒదినా అదే మీ బామ్మ అయితే చెయ్యనక్కర్లేదూ!' అంటూ అడిగాడు.

''మా బామ్మా! మా బామ్మ ఈవిడిలా తయారవలేదు. శుభ్రంగా తొంభైఏళ్ళు బ్రతికినా, హాయిగా 'కృష్ణా రామా' అంటూ చనిపోయింది, ఎవరికీ చీమంత ఇబ్బంది కూడా కలిగించలేదు పూర్వజన్మలో ఘోరమైన పాపాలు చేస్తేనే ఇలా అవుతారట! చేసింది గాబట్టి ఆవిడా, ఆవిడతోపాటు మీరూ అనుభవించండి!'' ఆవిడ ఈసడింపుగా అంటుంటే - నొచ్చుకుంటూ బామ్మ గదిలో కెళ్ళాడు. ఆవిడ్ని లాలించి బాత్‌రూమ్‌కి పంపేటప్పటికి పావుగంట పట్టింది. అంతలోకి రత్తి రావడంతో పక్కలు శుభ్రం చేయించి, గది కడిగించి అగరొత్తులు వెలిగించాడు.

ఇదంతా చూసి లలితమ్మగారు తృప్తిగా నిట్టూర్చితే — ఆవిడ కోడలు రాధ మాత్రం మరిదిని విడ్డూరంగా చూస్తూండిపోయింది.

''ఒరే అన్నయ్యా!''

ఈ సంబోధన ఎవరిదా అని ఆశ్చర్యంగా వెనక్కితిరిగేసరికి, బామ్మ! ఆపుకోలేని నవ్వొచ్చింది. తెల్లని పంచ కట్టుకుని, తను విడిచేసిన షర్టు తిరగేసి తొడుక్కుని గుండీలు పెట్టడానికి సతమతమవుతోంది.

(60 వ పేజీ చూడండి)

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.
వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి.
ఫోన్ : 700 1010.

ప్రతి బుధవారం
ఆంధ్రపత్రిక దినపత్రికలో
"విపణి వీధి"
ప్రకటనల కాలమ్‌లో మీ వ్యాపార ప్రకటనలివ్వండి. కాలమ్ సెం మీ. రు. 7 మాత్రమే.
వివరాలకు :
అడ్వర్టయిజుమెంటు మానేజరు,
ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా వలహాలచే సంతానవతులయి ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:
శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
రామాలయం వీధి, తెనాలి—2. | 2వలైను, కేదారేశ్వరపేట, విజయవాడ—3.

వృద్ధాప్యంలో ఓ బామ్మ

[10వ పేజీ తరువాయి]

"నా చొక్కా నువ్వు తొడుక్కోవచ్చా బామ్మా !" నవ్వుతూనే అడిగాడు.

"అయ్యో, ఏంరా ! బాగోలేదా ?"

"ఊఁహు, బావుండలేదుగాని, ఇందాక నువు, అన్నయ్యా ! అని పిల్చేవు ఎవర్ని ?" అంటూ దగ్గరకెళ్ళి నెమ్మదిగా ఆ చొక్కా ఊడదీసేశాడు.

"నిన్నే పిల్చానురా !"

"నన్నలా పిలవొచ్చా ! నీకు నేను మనవణ్ణవుతానని మర్చిపోయావా !" చిర్నవుతోనే గద్దించినట్టడిగాడు.

"నా కిపుడెవరూ అన్నయ్యలు లేరుగదరా, నిన్నంటే తప్ప ! అయినా నువు చూస్తే నా కంటే పొడుగ్గా కనబడుతున్నావ్ — పేరెట్టి పిలిస్తే ఏం బావుంటుంది చెప్పు !"

"బావుంటుందిగాని పేరెట్టే పిలువ్. ఏం ?"

ఆవిడ దానికి బుద్ధిగా ఊ కొట్టి, అగరొత్తుల నుండొచ్చే పొగని చూస్తూ కూర్చుండిపోయింది

ప్చ్, ఎలా ఈవిడ్ని మామూలు మనిషిని చేయటం? మునుపటంతబాగా ఉండకపోయినా తన గురించి తను తెలుసుకో గలిగితే చాలు, మరీ నానిగాడి కంటే అధ్వాన్నమైపోయింది

"చూడు బామ్మా నే నెవర్ని ?"

"అదేమిటా అలా అడుగుతావ్ ! నాకు గుర్తు లేదనుకున్నావా ! నా ప్రసాదువి, ఆయన పేరే గదరా నీకు పెట్టుకున్నది." టక్కున సమాధానమిచ్చింది.

"మరది బాగా తెలుసుగనా ! ఆ పక్క దుప్పట్లన్నీ పాడుజేసావు ఎలా పడుకుంటా మని ?" గద్దించినట్టడిగాడు.

"ఏ దుప్పట్లురా; ఓహో అవా ! నానిగాడు పాడుజేసుంటాడురా, అయినా ఇంత వయసొచ్చి నేనటువంటి పని చేస్తానా ! ఇంట్లో అందరూ అనేది చాలక నీక్కూడా నేను లోకువయ్యానుటా !" ముక్కు ఎగబీల్చుతూ పమిటచెంగుతో కళ్ళు తుడిచెయ్య సాగింది.

ఆవిడ్నలా చూసి ప్రసాద్ కంగారుపడిపోతూ— ఆవిడ కళ్ళు తన చేతిగుడ్డతో తుడిచేసాడు. "అబ్బ. ఈ విడకింకెలా చెప్పాలి !"

"బామ్మా, నేనంటే నీ కిష్టముందా !" ముందుకువంగి లాలనగా అడిగాడు.

"చాలా ఇష్టం" నొక్కి చెప్పిందామె.

"మరి నేనెలా చెప్తే అలా వింటావా ?"

"ఎందుకు వినను. నువ్వెలా చెప్తే అలా వింటాను, నువ్వేం చెయ్యమంటే అలా చేస్తాను."

"బామ్మా, నీ పక్క దుప్పట్లు నువ్వే పాడు చేస్తున్నావు. నే నబద్ధం చెబుతానా ! అలా ఖరాబ్ చేస్తుంటే రోజుకో దుప్పటి రత్తి తీసుకెళ్ళిపోతుంది. అలా రోజూ పోతే మనకెంతనష్టమో చెప్పు. మేం బికార్లలా అయితే నీకు బాగుంటుందా..."

అతడా మాట పూర్తి చెయ్యకుండానే ఆవిడ కళ్ళు పెద్దవైనాయి. "అదేమిట్రా దుప్పట్లన్నీ రత్తికిచ్చేస్తున్నారా ! మీ అమ్మ ఉతకడం లేదూ !' ఉడుక్కుంటున్నటుగా అడిగిందావిడ

"ఊఁహు"

ఆవిడ ఊరికే లబలబలాడిపోతూ కోడల్ని అనేక విధాల శాపనార్థాలు పెట్టసాగింది

"అదెపుడూ 'నెరజాణ'రా, నన్నెపుడు చూసింది గనకా— నేను చెప్పినమాట విన్నది గనకా? ఇప్పుడైనా నన్ను కాస్తంత కనిపెట్టుకోనక్కర్లేదూ !"

చకచకా అనేస్తుంటే ఆవిడనే వింతగా చూస్తుండిపోయాడు ప్రసాదు.

నిజానికి తల్లిదేం తప్పులేదు మొన్న మొన్నటి వరకూ ఆవిడ అమ్మని ఆజ్ఞాపిస్తూ వచ్చింది. ఏమాత్రం ఆవిడ అజ్ఞలు జవదాటినా అప్పటికప్పుడు తలవాచేలా చివాట్లు పేసేది. తండ్రి కూడా తన తల్లిమీదుండే అభిమానంతో భార్యనేమీ మాట్లాడనిచ్చేవాడు కాదు.

ఇపుడు ఏం చేయలేని స్థితిలో కూడా ఓ మూలన కూర్చునుండక కోడల్ని ఈ విధంగా శిక్షించాలనుకుంటుందా ? అర్థంకాని ఆలోచనతో అయోమయంగాఆమెనే చూస్తుండిపోయాడు.

ఆమె ముఖంలో నుండి కోపచ్ఛాయలింకా పోలేదు. ఇపుడేం చెప్పి ప్రయోజనం లేదు అనుకుని నెమ్మదిగా తనగదికి జారుకున్నాడు.

ఈ బామ్మతో అమ్మ పాపం ఎలా వేగుతుందో ఏమిటో? ఇంతెడు చాకిరీతో బాటు ఈమెను చూసుకోవడమంటే మాటలా ?

ఒదినకు వచ్చే అహంకారం తప్ప ఏమీ ఆలోచించదు.

"ఏం చేస్తున్నావురా ప్రసాదూ!' అంటూ వచ్చిన తల్లి పిలుపుతో తేరుకున్నాడు.

"అదేనమ్మా బామ్మని గురించి..."

"ఏం బామ్మోలేరా! ఆవిడతో క్షణం తీరుబడి లేకుండా ఛస్తున్నాను. అంతా చేసినా ఇంకా తనని పట్టించుకోవడం లేదంటూ అరుస్తుంది. ఈ రోజు మాత్రం నా ప్రాణం హాయిగా ఉంది. అసలు నువ్విలా చెప్తే అలా చేస్తుంటే నాకే ఆశ్చర్యం వేసింది. మాకైతే ఆవిడ్ని బైటకు తీసుకొచ్చి స్నానం చేయించడమే బ్రహ్మప్రళయమయేది; ఈ సెలవుల్లో ఎటూ వెళ్ళక ఇక్కడే ఉండు బాబూ— నీ మాటెంత బాగా వింటుందో ఈ రోజు తెలిసింది కదా!"

"అదెలా వీలవుతుందమ్మా! అక్కడ నా ఫ్రండ్సంతా జాలీ ట్రిప్ వేసే ప్రయత్నంలో రెండు రోజుల్లోనే తిరిగి రమ్మని చెప్పారు. నేనుకూడా మీ అందర్నీ చూసి వెంటనే వెళ్ళిపోవాలని వచ్చాను."

"బాబ్బాబు ఈసారికా ప్రయాణం వాయిదా వేసుకో— ఒక్క పది రోజులు ఆవిడ్ని మంచిమాటలతో దార్లో పెడితే ఆ తర్వాత నాపాట్లేవో నేను పడతాను — ఆలోచించుకో" అంటూ అతడ్ని సందిగ్ధంలో వదిలేసి బైటకెళ్ళిపోయింది.

'ఓరి దేవుడా!' అనుకుంటూ పచార్లు మొదలెట్టాడు. అమ్మ అసలు తననిబుద్ధిగా 'ఎక్కడైనా వెళ్ళిరారా అబ్బాయ్ శుభ్రం చేయిస్తాలే' అంది. తను వినక, అయినా తనుఓ 'మెడికో'గా బట్టి ఏ విధమైన అరమరికలూ లేకుండా తనే పూనుకున్నాడు. ఇపుడు అమ్మేమో ఆవిడ్ని తనే దార్లో పెట్టాలంటుంది, ఇదయ్యేపనా?

"ఏం ఎందుక్కాదూ! ఆవిడ నిన్ను ఎంతలా సాకింది? ఆ మాత్రం చూడలేవూ?" అంతరాత్మ దుయ్యబట్టసాగింది.

తల్లి ఎంత ప్రాధేయపడింది! అయినా బామ్మనీవిధంగా వదిలి ఫ్రెండ్స్‌తో వెళ్ళినా మనసంతా ఇటే ఉంటుంది; ఆ మధ్యాహ్నానికే వొక నిశ్చయానికొచ్చేసాడు.

మర్నాడే మిత్రులకో ఉత్తరం రాసి పడేసాడు. తను రాలేకపోతున్నందుకు మరేవేవో కారణాలు చెబుతూ —

ఆ రోజు నుండీ రత్తి పనిలోకి రావల్సిన టైము కూడా చెప్పేశాడు. ముసలమ్మగారి పన్లు చూడడం నా వల్ల కాదని అది ముందు మొండికేసినా పాతిక రూపాయలు ఆవిడ పని నిమిత్తం అదనం ఇస్తాననడంతో మరి మాట్లాడలేదు.

ఆవిడ నిద్ర లేచే టప్పటికి రత్తి హాజరవడం, వెంటనే ఆవిడని బైటకు తీసుకొచ్చి కాలకృత్యాలు తీర్పించి లోనికి తీసుకెళ్ళడం యాతనే అనిపించినా, నాలుగు రోజులయేటప్పటికి దినచర్యలో ఒక భాగమై ఎవరికీ కష్టమనిపించలేదు.

ఇంట్లో అందరి ప్రాణాలూ స్థిమితపడ్డాయ్ తండ్రి ప్రసాద్‌ని మెచ్చుకోలుగా గమనిస్తుండిపోయాడు.

అన్న రాఘవ కూడా తమ్ముడు మగాడై ఉండీ బామ్మతో అవస్థ పడుతున్నందుకు బాధపడి భార్యదగ్గర వెల్లడించాడు. 'ఇటు ఇంటి విషయం పట్టించుకోవు, బామ్మ విషయం పట్టించుకోవు! తమ్ముడ్ని చూడ'ంటూ -

"చాల్లెండి చెప్పొచ్చారంటూ" ఆవిడ కస్సుమంది. "పల్లెలో ఉన్న నాలుగెకరాల మాగాణీ అతగాడికి రాసిందిగానీ మీకిచ్చిందా, నాకిచ్చిందా? ముద్దుల మనవడికి ఇచ్చుకుంది గాబట్టి అతగాడికే ఉన్నయ్ – ఆవిడ్ని చూసుకోవల్సిన బాధ్యతలన్నీ."

రాఘవ కాస్త మెతక మనిషి. మళ్లీ ఏం అంటే ఏం తంటా వస్తుందోనని మరా విషయం ఎత్తలేదు.

ప్రక్కగదిలో కూర్చుని పేపరు చదువుతున్న ప్రసాదు వీరి సంభాషణ చెవులకు సోకి నవ్వుకున్నాడు. 'నా కిద్దరు కొడుకులూ ఒకటే' అంటూ తండ్రి ప్రసాదు ఒప్పందంపై అపుడే సమానంగా పంచేసాడు. ఆ విషయం వీరికి తెలుసుండదు, వాన్న బహుశా చెప్పి వుండరు.

* * *

బామ్మకి పెట్టే ఆహారంలో కూడా మార్పు చేయించాడు.

ప్రొద్దుట రెండిడ్లీ కాఫీ తప్ప, ఉప్మాగాని మరోరకపు పదార్థంగాని అసలు చూపించకూడదని, అలాగే అన్నంలో కూడా ఆకుకూరలూ, తేలిగ్గా జీర్ణమయే కూరలే పెట్టాలంటూ తల్లికి ముందుగానే చెప్పాడు.

రెండు వారాలు ఏ చికాకులూ లేకుండా జరిగిపోయాయి. ప్రసాద్‌కి బామ్మ అంటే ఉన్న ఇష్టంవలనో ఏమో ఆవిడ చేసే చిన్నపిల్లల చేష్టలు వేటికీ ఎదురు చెప్పలేదు. నానిగాడు బామ్మతో ఏవో కథలు మొదలెట్టడంతో నెమ్మదిగా బట్టలు మార్చుకుని బైటకొచ్చేసాడు. అతడలాగే అపుడపుడూ బామ్మని మాయజేసి అన్నగార్కి సహాయంగా షాప్‌కి వెళ్తుంటాడు.

ఆ రోజు వెంకటేశ్వరలో ఏదో క్రొత్త తెలుగు పిక్చరొచ్చిందని వెళ్ళాడు. తిరిగి వచ్చేటప్పటికి బామ్మ ఇంట్లో నానాహంగామా చేస్తోంది. అమ్మని ఏవేవో శాపనార్థాలు కూడా పెట్టడం వినరావడంతో — ఒక్క



అంగలో బామ్మ దగ్గరకెళ్లి భుజమ్మీద చెయ్యేసి, బుజ్జగింపుగా అడిగాడు అసలేం జరిగిందంటూ —

అతడిని చూస్తూనే 'వచ్చావురా ప్రసాదూ!' అంటూ ఏడ్వేయ్యసాగింది. ఏం పాలుపోక తల్లివేపు చూసాడు ఏమైందన్నట్లుగా.

'ఏవుందీ నువ్వెళ్ళిన అరగంటకే 'ప్రసాదూ ప్రసాదూ' అంటూ కేకలు మొదలెట్టింది. వాడులేడు సినిమాకెళ్ళాడు వచ్చేస్తాడు అన్నా నా మాట వినదు కదా! 'వాడిక్కడుంటే నన్ను బాగా చూసుకుంటూ, నాకేం కావాలో కనిపెట్టుకుంటున్నాడని వాడ్ని మీరే పంపేశారు. నేనుకూడా వాడి దగ్గరికే వెళ్ళిపోతా' నంటూ ఎలాగో ఓ జత బట్టలు వెదుక్కుని చంకనెట్టుకుని బయల్దేరుతుంటే, ఎలాగో బతిమాలి తీసికెళ్ళి కూర్చోబెట్టి నేను పని చూసుకుంటున్నాను. పది నిమిషాలకే నాని గాడి అరుపులు విని వచ్చి చూద్దునుకదా ఏవుందీ— ఈవిడ వీధి చివరికంటూ నడుచుకుంటూ వెళ్ళిపోయింది. నేను కంగారుగా వెళ్ళి నయానా భయానా చెప్పగా వెనక్కి తిరిగిందిగాని, ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేకపోతోంది. నడవలేని దానవు ఇంత దూరం ఎలా వచ్చావంటే— ప్రసాదు కనిపిస్తాడని వచ్చానుగాని, నేనిపుడింతమాత్రం ఇంటికి నడవలేనంటూ మొండికేసింది. వీధి పొడుగునా అందరూ చూడడమే, సిగ్గుతో ప్రాణం చచ్చిపోయిందనుకో! అటు వెళ్ళే రిక్షానిపిల్చి ఎక్కించుకొచ్చాను. అతడికి

వృద్ధాప్యంలో ఓ బామ్మ

డబ్బులిచ్చి పంపించి లోనికొచ్చానో లేదో మళ్ళీ వెళ్లి పోతానంటూ మొదలెడుతుంది.'

అమ్మ అంతా చెప్తుంటే నా తల గిర్రున తిరగసాగింది.

"నే నెన్నాళ్ళు ఈవిడిని కాచుకుని ఉండగల్ను! మరో నాల్రోజులకైనా నేను వెళ్ళాల్సిందేగదా! అలవాట్ల ప్రకారం నడుచుకుంటుందికదా— ఇక ఎవరికీ ఇబ్బంది ఉండదనుకుంటే కథ మళ్ళీ మొదటికొచ్చింది. తను రావడం మొదటికే ముప్పు వచ్చినట్లుగావుంది. ఇకనుండి వీధినకూడా పడేలావుంది. భగవంతుడా, యిపుడేదిదారి!" అనుకుంటూ తలపట్టుకున్నాడు.

పెరట్లో నాలుగడుగులు వేయడానికే ఆయాసపడే బామ్మ అంత దూరం ఎలా నడిచిందో అర్థం కాలేదు. తనని చేరుకోవాలనే ఉద్దేశ్యంతో ఉడిగిన జవసత్వాలను కూడా లెక్క చేసుండదని సరిపెట్టుకున్నాడు.

'మరి నే నెపుడూ నీ దగ్గరే కూచుంటే నా చదునేం కావాలేం? సెలవులవగానే నే వెళ్లొద్దు!' అక్కడే కుదురుగా కూర్చున్న బామ్మవేపు చూస్తూ అడిగాడు.

"అమ్మో నన్నీ రాక్షసుల మధ్య మాత్రం వదిలి వెళ్ళకురా అబ్బిగా, వెళ్తే నన్ను కూడా నీతోనే తీసుకెళ్ళు"

అంత చికాకులోనూ వాళ్ళని రాక్షసుల్ని చేసినందుకు, తనని 'అబ్బిగా' అన్నందుకు ఫక్కున నవ్వాడు

చిన్నప్పుడు తనని అందరూ 'అబ్బిగా' అనే పిల్చేవారు. అప్పటి రోజుల్లో అదో ముద్దు పేరు. హైస్కూలులో చదివే రోజుల్లో తోటివిద్యార్థులు ఇంటికొచ్చినపుడు కూడా బామ్మ తనని పదే పదే పిల్చే ఆ పిలుపు అందరికీ వెక్కిరింతయేది.

ఇంటి దగ్గరెంతో మారాం చేసి ఆ పేరు నెమ్మది మీద మాన్పించి— అసలు పేరుతో పిల్చే అలవాటు చేసాడు. ఇన్నాళ్ళకు బామ్మ మళ్ళీ ఆ రోజుల్లోకి వెళ్ళింది.

అన్ని కబుర్లు చక్కగానే చెబుతుంది. అసలిదంతా అమ్మమీద పేరుకున్న కసితోనే చేస్తుందేమోనన్పించి, బామ్మ మీద మొదటి సారిగా కోపం ముంచుకొచ్చింది

జ్ఞానంనశించాక ఇంకెలా చెప్తే ఈవిడకు అర్థమవుతుంది? కాస్త ఏమైనా మందలిద్దామంటే ఆవిడ మీదుండే అభిమానం వలనలా చెయ్యలేకపోతున్నాడు.

"ఒరే అబ్బిగా .."

ప్రక్కన కూర్చున్న బామ్మ ఏదో సందేహాస్పదంగా పిలిస్తే, ఆమెను చూశాడు—

"అదేరా! పెద్దాడి పెళ్ళాం ఇంటి పెత్తనమంతా చెలాయిస్తుంటే— నీ పెళ్ళాన్ని తీసుకరాకుండా ఇంకా ఎక్కడ అట్టిపెట్టావురా!"

ఈ సారి నవ్వు దాచుకుందామన్నా దాగలేదు ప్రసాద్‌కి ఆవిడ మీదున్న తాత్కాలిక కోపం పటాపంచలైంది.

"ఎందుకు, నన్ను కాల్చుకు తినేది చాలక నా పెళ్ళాన్ని కూడా కాల్చుకుతినాలనుందేవిటి?" ఆవిడ్ని ఉడికింపుగా అడిగాడు.

"నిన్నేం చేశానురా ప్రసాదం! నీ కేమైనా ఇంత దెబ్బ తగిలితే, ఆ బాధ నాకేనన్నంతగా గిలగిల లాడిపోయేదాన్ని నీవిలా అయిపోయావేంరా? ఆవిడ్ని నేనేం అననుగాని ఒక్కసారి తీసుకొచ్చి చూపించరా— చచ్చేలోగా చూసిదస్తాను. అయినా మీ అమ్మ అంటే నాకు మంటగాని మీ ఆవిడంటే నా క్కోపమేమిటి చెప్పు? ఇప్పుడేపోయి తీసుకు రారా..."

కాస్తంత దూరంలో కూర్చుని సన్నజాజులు మాలకడుతున్న రాధ ఆవిడ మాటలు విని పకపకా నవ్వింది.

ఏమిటంటూ అక్కడకు వచ్చిన లలితమ్మగారు సంగతంతా విని, "వాడికింకా పెళ్ళి కానిదే ఎవర్ని తీసుకొచ్చి చూపించమంటారు? అయినా బతికినంత కాలం నన్ను సాధించడమే ధ్యేయంగా పెట్టుకున్నారు — కన్న



కూతురి కంటే ఎక్కువగా మీ సేవలన్నీ చేస్తున్నాను — ఇప్పుడైనా ఆ ధోరణ మార్చుకుని నన్నభిమానించడం చేతకావడం లేదుగాని, ఇంకా వాడి పెళ్లాం కూడా రావాలా'' అమ్మ అనేది ఏం విన్పించుకో నట్లుగా ఉండిపోయింది బామ్మ భోజనం టైము కావడంతో అన్నం పెట్టి, ఆమె గదిలోకి పంపించేసారు.

తనిక నాలుగు రోజుల్లో వెళ్లిపోవాలి! దినచర్యకి బాగానే అలవాటు పడింది గాబట్టి, అమ్మని ఇప్పటాగే చూసుకోమని చెప్పాలి తను అన్నట్లుగా వెళనందుకు రవీంద, కవి మటుకు చాలా కోపంగానే ఉండి ఉంటారు వాళ్లని డిజప్పాయింట్ చేసినందుకు— అసలు వాళ్లయినా వెళ్ళారో లేదో కూడా ఒక్క లెటరైనా రాయలేదు వెళనందుకు ఏం చెప్పాలా అనుకుంటూనే నిద్రలోకి జారుకున్నాడు.

పొద్దున్న లేచేటప్పటికి ఆరయింది. పేస్ట్, బ్రష్ తీసుకుని బామ్మ గది వేపు వెళ్లాడు మంచంపై ఆవిడ కనబడక పోవడంతో కంగారుగా బైటకొచ్చాడు. తులసి కోట ప్రక్కనే కూర్చుని రత్తిని పూలు కొయ్యమని ఆజ్ఞాపించడం చూసి స్థిమిత పడ్డాడు.

'ఔనూ, పూలెందుకు బామ్మా?' దగ్గర కెళ్తూ అడిగాడు.

''లేచావా! దా ఇలా కూచో!' అంటూ ఆవిడ ప్రక్కన చోటు చూపిస్తూ, ''ఈ రోజు ఏకాదశట్రా! నాకా సంగతి మీ అమ్మ ముందుగా చెప్పాలా వద్దా? ఆవిడ ఒక్కర్తీ చేస్తే నాకు పుణ్యం వస్తుందట్రా? నాలుగు చివాట్లేసేను — మళ్లీ మాట్లాడ లేదు...''

అపుడు బాగా పరిశీలించాడు బామ్మని - శుచిగా స్నానంచేసి, నుదుట కాస్త విభూతి పెట్టుకుని, చేతిలో భగవద్గీత అడ్డదిడ్డంగా పెట్టుకుని కూర్చుంది.

రత్తి అంతలో పళ్లెంనిండా పువ్వులు తెచ్చి అందించి, నావేపు తిరిగి ''అబ్బాయి గోరూ ఇయేల బామ్మగారు ఎంత తెలివిగా సేత్తన్నారనుకున్నారు పన్లన్నీను! నేను వచ్చి గదిలోంచి బామ్మగార్ని నడిపించుకుని తీసుకొస్తుంటే - అమ్మగారపుడే తానం జేసి, పూజ్జేసుకుంటూ నేనియ్యాల గుళ్లోకెల్తాను, పని చూసుకోయే అంటం విని, 'పొద్దున్నే

కళ్లు చెదరే తెల్లదనంకోసం పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల



తెల్ల బట్టలు కళ్ల మిరుమిట్లు గొలిపే తెలుపు తేవడమే కాదు—పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల మీ రంగు బట్టలు ఉతకడానికీ పనికి వస్తుంది.

వాడుకలో సౌకర్యం, లాభం తెచ్చే పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల - ప్రతి విషయాన్ని ప్రత్యేకంగా చూసే గృహిణుల తొలి ఎన్నిక అనాలి.

నిజమైన తెల్లదనానికి పాల్ డిటర్జెంట్ సబ్బు బిళ్ల.

అల్ట్రా మరైన్ అండ్ పిగ్మెంట్సు లిమిటెడ్
రాణిపేట-642 403 తమిళనాడు.

Sista's-UPL-58-82 TE

ఆంధ్రపత్రిక

దినపత్రిక చదవండి.

- సాహిత్య సేవకు
- సాహిత్య స్థాయికి
- తాజా వార్తలకు
- కొత్త శీర్షికలకు

చదవండి!

సంప్రదించండి!

శాస్త్రయుక్తముగా అనుభవపూర్వకముగా తయారుచేయబడిన ఆయుర్వేదౌషధములతో చికిత్స చేయబడును.

డా॥ ఐ. అమర్‌నాథ్

దేశీయవైద్యచికిత్సా కేంద్రం

చీరాల - 523157 (ప్రకాశంజిల్లా)

పుస్తకములు

వర్తక మర్మములు : సబ్బులు, పౌడరు, మందులు, క్రీములు, పళ్లపొడి, అత్తరు మొదలగు మర్మములుగలవు. రూ. 10. మహా గారడి విద్య : మ్యాజిక్, తంత్ర విద్యలు నేర్చుకొనవచ్చును. రూ. 6. కొక్కోకము (బొమ్మలతో) రూ. 10, దాంపత్యరహస్యములు(బొమ్మలతో)రు.10, సర్వ దేవతావశ్యమను మంత్రములు : అన్ని దేవతల పూజ, యంత్రములు గలవు రు.10. కుట్టుపని: ఆడ, మొగ దుస్తులు కత్తిరించి. కుట్టుట నేర్చుకొనవచ్చును. రు. 8. గృహ వైద్యములు : 250 మందులు స్వయముగా చేసుకొనవచ్చును. రు. 6. వి.పి.కి వ్రాయండి.

శ్రీ కందస్వామి, & కో,

నెం. 22, తంగవేలుపిళ్లై గార్డెన్స్, పాత చాకలిపేట. మద్రాసు—600021.

వృద్ధాప్యంలో ఓ బొమ్మ

గుళ్లో కేంటి' అంటూ బొమ్మగారడిగేరు' ఆరేమో ఇయాల ఏకాదశి అని సెప్పేతలికి రయ్యిమంటూ కాసేపు అమ్మగోర్ని కూకలేసి తనుకి తనే తాణాల దొడ్లో కెల్లిపోయి, అమ్మగోరు ఏడినీళ్ళు తెత్తున్నా అంటన్నా ఇనకండా సన్నీళ్ల తలంటాజేసి, "నేనియాల ఏం తిన్ను, ఉపాసముంటాను – ఇక్కడ పూజ్జేసుకుంటా" నని నన్ను పూలట్టమ్మని తరివితే నేను తెచ్చిచ్చాను..."

అయితే బొమ్మ కాస్త మనలోకొస్తుం దన్నమాట! అని తృప్తిగా నిట్టూర్చి, 'వెళ్ళి నీ పని చూసుకో' అంటూ రత్తికి సైగ చేసాడు.

పూలు తీసుకుని బొమ్మ దేవుడి గదిలో కెళ్తుంటే, మరింత హాయిగా అన్పించి – ముఖ ప్రక్షాళన పూర్తిగావించాడు.

వెళ్ళిన కాస్సేపటికే ప్రసాదం అంటూ అరుస్తుంటే 'ఏమిటి బొమ్మా ఎందుకు' అంటూ వెళ్లాడు.

"మీ అమ్మ ఏం జేసిందో, చూశావురా!"

"ఏం జేసిందేం ?"

"ఇక్కడ నేను పెట్టిన బాబా పఠం తీయించేసింది– చూశావా నే నంటే దాని కెంత నిర్లక్ష్యమో! దీని దురుసు కాస్త వదిలించేస్తాను..."

గభాల్న లేచి వంటింటివేపు వెళ్తుంటే కంగారుగా ఆపుచెయ్యబోయాడు కానీ ఆగితేనా ? ఆవిడి త్రోసిన తోపుకి గోడకి తగిలిన తల మర్దించుకుంటూ "బొమ్మ కెంతకోపం! అమ్మతో యుద్ధం చేసే వీరుడిలా వెళ్ళిపోతోందను"కుంటూఉండగానే –'దబ్' మన్న శబ్దంతో పాటు 'అమ్మా' అన్న అరుపు. వేగంగా పరుగెత్తాడు.

మొదటేమైందీ అర్థం కాలేదు. ఆలోచిస్తే పంచ చొటన వ్రేలిక చిక్కుకుని గడప తన్నుకుని అంతదూరం విసిరినట్టు బొమ్మ పడిందని తెలిసింది.

అమ్మ కంగారుగా గ్లాసెడు మంచినీళ్లు తెచ్చి త్రాగించడానికి ప్రయత్నించింది. అప్పటికే బొమ్మ స్పృహతప్పడంతో – తన కాళ్ళు దడ దడ లాడాయ్. గబ గబా వెళ్ళి దగ్గర కూర్చుని ఆమె తల నెమ్మదిగా లేవనెత్తి తను బాగా కూర్చుని తల ఒళ్లో పెట్టుకొన్నాడు–ముఖం తడిగుడ్డతో తుడిచి, తెరుచుకున్న నోటిలో కొంచెం కొంచెం నీళ్ళ పొయ్యసాగాడు.

కన్నంలో పోస్తున్నట్టుగా అవి జారుతుంటే, గుటక వేస్తుందనుకున్నాడు గాని, ఆమె ప్రాణం అప్పటికే అనంత వాయువుల్లో కలిసిపోయిందని తెలుసుకోడానికి మరో నిమిషం పట్టింది.

నాన్నా, అన్నయ్యా, అందరూ కూడా ఘొల్లుమంటుంటే – ఉబికివచ్చే కన్నీటిని దిగమింగుతూ ఆవిడనీ 'ప్రాపంచిక చింతన'ల నుండి దూరంచేసి, తనలో ఐక్యం చేసుకున్న భగవానుణ్ణి మనసారా ప్రార్థించి తేలిగ్గా నిట్టూర్చాడు ప్రసాద్.

ధన్య జీవితం

నీ కళ్ళు –
కామ జ్వాలలు రగిలిస్తే
నా రాజ్యంలో నీ స్థానం సున్న!
అవే ప్రేమధారలు కురిపిస్తే
నాకు నువ్వందరి కంటె మిన్న!!
నీ కాళ్ళు –
పరువపు ఉరకలతో
పరుగులు తీస్తే నాకొద్దు!
పరమోన్నత పథంలో
పయనిస్తే నా కెంతో ముద్దు!!
నీ హస్తాలు –
ప్రణయ పరిష్వంగాల కోసమే
ప్రాకులాడితే నా మనసుకి కష్టం!
పగిలే హృదయాలనవి తాకి
పరితాపం కలిగిస్తే నా కిష్టం!!
నీ తనువు –
పిచ్చి-పిచ్చి కోర్కెలకు
పట్టుకొమ్మైతే అది ఏహ్యం!
పీడితుల సేవకై దాన్ని
పణంగా పెడితే అదెంతో ధన్యం!!

– దొడ్లంకి వెంకట్రావ్